ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులపై శిక్షణ

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 26: ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, నిర్వహణపై గురువారం హైదరాబాద్‌కు చెందిన హైపవర్ ఎలక్ట్రికల్ సంస్థ ద్వారా సిబ్బందికి శిక్షణ, అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు విద్యుత్‌శాఖ ఎస్‌ఈ రమేష్‌బాబు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల యొక్క మరమ్మతులు ఏ విధంగా నిర్వహించాలి, నాణ్యతను పాటిస్తు, పనిలో నైపుణ్యాన్ని పెంచుకోవడానికి కావాల్సిన శిక్షణ తరగతులను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ నాగరాజు, ఏడీఈ చంద్రకాంత్, ఎస్పీఎం స్వప్న, ఏఈలు దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.


కళాహీనంగా గోల్‌బంగ్లా


నిజాంసాగర్ గార్డెన్


పని చేయని పౌంటేన్లు

నిజాంసాగర్ ప్రాజెక్టు..

పర్యాటక కేంద్రంగా ఏర్పాటయ్యేనా?

- ఏళ్లు గడుస్తున్నా ఊసే లేని పర్యాటకం
- ప్రభుత్వాలు, పాలకులు మారినా ఫలితం శూన్యమే
- నిరాశలో ఉభయ జిల్లాల పర్యాటకులు
- సాగర్ పర్యాటకంలో కనీస సౌకర్యాలు కరువు
- సాగర్‌లో బోట్ షికారు లేక నిరాశలో పర్యాటకులు

నిజాంసాగర్, సెప్టెంబరు 26: నిజాంసాగర్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతారు అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఉభయ జిల్లాల పర్యాటకులు నిరాశ చెందుతున్నారు. ఒకప్పుడు పర్యాటకులకు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నా కాలక్రమేనా ప్రాచీన కట్టడాలు కళాహీనంగా మారాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు గుల్గస్తి దాదాపు పది ఎకరాల విస్తీర్ణంలో 1921లో పచ్చని గార్డెన్‌లతో పాటు నీరు విరజిమ్మే పౌంటేన్లు, పర్యాటకులు సేదతీరేందుకు పచ్చని గార్డెన్, స్వాగత తోరణాలు, ఉయ్యాలలు, జారుడు బండలతో పాటు పర్యాటకులకు సౌకర్యాలు కల్పించారు. అవి కళాహీనంగా మారాయి ప్రభుత్వాలు, పాలకులు మారినా మారుతున్న పర్యాటక రూపురేఖలు మారటడం లేదు. ఆనాడు నైజాం ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన అతిథి గృహాలు, ప్రాచీన కట్టడాలు పర్యాటకులకు కనువిందు చేస్తూ ఉండేది. అవి ప్రస్తుతం కళాహీనంగా మారాయి. నిజాంసాగర్ పర్యాటక స్థలాలను ప్రజాప్రతినిధులు ఎన్నికల సమయంలో ప్రచారస్త్రంగా మలుచుకుంటూ ఉన్నారు. తెలంగాణ వచ్చాక పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న అప్పటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నిజాంసాగర్ ప్రాజెక్టు, నిజాంసాగర్ ప్రాచీన కట్టడాలను, వీఐపీ గార్డెన్‌లను ఎంతో సుందరంగా తీర్చిదిద్దేందుకు బాటలు వేశారు. 2021లో నాగమడుగు ఎత్తిపోతల పథకానికి కె.చంద్రశేఖర్‌రావు భూమిపూజలు చేసేందుకు రానున్నారని, అధికారులు కోటి రూపాయల వ్యయంతో రహదారులు వీఐపీ అతిథి గృహాలు, గుల్‌గస్తీ బంగ్లా, గోల్ బంగ్లాలను చూడ ముచ్చటగా తీర్చిదిద్దారు. వీఐపీ, గుల్గస్తి గార్డెన్, హైమాక్స్ లైట్లతో పాటు పౌంటెన్లను చేశారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పర్యటన రద్దు కావడంతో ఈ పర్యాటక కేంద్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారాయి. నూతన ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సాగర్ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడంలో విఫలమైంది. తెలంగాణ ప్రభుత్వ హయాంలోని అతిథి గృహాలు, మరమ్మతులు చేసినప్పటికీ పర్యాటకులకు నిరాశగా మిగిలాయి. గుల్గస్తి బంగ్లా ఆవరణలో ఉన్న గార్డెన్ లో పర్యాటకులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో పర్యాటకులు నిరాశకు గురవుతున్నారు. గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విరజిమ్మే పౌంటేన్లు పైప్‌లైన్లు దర్శనమిస్తున్నాయి. స్వాగత తోరణాలు, పచ్చని పందిళ్లు, ప్రాజెక్టు అంతర్భాగంలోని చత్రీనౌక బంగ్లా చూపరులకు నిరాశ మిగిలిస్తున్నాయి. గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లు మూన్నాళ్లకే అవి పాడైపోయాయి. రాత్రివేళల్లో గార్డెన్‌లో ప్రాచీన కట్టడాలు చిమ్మ చీకట్లోనే పర్యాటకులు తిలకించాల్సి వస్తుందని వాపోతున్నారు.

బోటు షికారు లేక నిరాశలో పర్యాటకులు

నిజాంసాగర్ ప్రాజెక్టులో బోటు లేకపోవడంతో పర్యాటకులకు నిరాశ చెందుతూ ఉన్నారు. పదేళ్ల కిందట నిజాంసాగర్ ప్రాజెక్టులో ఉండేది. జిల్లా అధికార యంత్రాంగం బోటు షికారును ఏర్పాటు చేయాలని ఆలోచన లేకుండా పోయింది. ప్రస్తుత సంవత్సరం నిజాంసాగర్ ప్రాజెక్టు సకాలంలోనే నిండుతోంది. నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి వచ్చే నీటిని తిలకించడానికి తండోపతండాలుగా వస్తూ ఉంటారు. నిండుగా ఉండే నిజాంసాగర్ కేరింతలు వేస్తూనే ఉంటారు. బోటు షికారు లేకపోవడంతో నిరాశకు లోనవుతూ గార్డెన్‌లోనే సేదతీరుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి బోటు షికారు ఏర్పాటు చేయించాలని ఉభయ జిల్లాల పర్యాటకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

గోల్ బంగ్లాను చూడముచ్చటగా తీర్చిదిద్దండి

నిజాంసాగర్ ప్రాజెక్టుపై ఎత్తైయిన కొండపైన ఉన్న గోల్‌బంగ్లా చూడ ముచ్చటగా తీర్చిదిద్దాలని పర్యాటకులు విజ్ఞప్తి చేస్తున్నారు. నైజాం ప్రభుత్వంలో నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణంపైన ఈ గోల్‌బంగ్లాను నిర్మించారు. ఈ బంగ్లాపై నుంచి ఇంజనీర్ అధికారులు నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం పనులను తిలకించేవారు. పూర్తయ్యాక ఈ బంగ్లాను జాతికి అంకితం చేశారు. కాటేజీలతో పాటు విశ్రాంతి సువిశాల హంగులతో ఉండేవి. కాలక్రమేనా నిర్వహన సక్రమంగా లేక అతిథి గృహంలోని పర్నీచర్ మంచాలు, విద్యుత్ పరికరాలు, ఫ్యాన్లు, నాపరాళ్ల, తలుపులు, కిటికీలు దొంగల పాలయ్యాయి. 2013, 2021లో దాదాపు రూ.20 లక్షలతో మరమ్మతులు చేసినా ఎలాంటి వినియోగంలోకి రాకపోవడం విశేషం. ఇప్పటికైనా గోల్ బంగ్లాకు మరమ్మతులు చేసి వాడుకలోకి తేవాలని పర్యాటకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి


కామారెడ్డిలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 26: కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కలెక్టర్ ఆశిష్‌సంగ్వాన్, ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకారులను ఎదురించి పోరాడిన వీర వనిత అన్నారు. ఆమె పోరాట స్పూర్తిని అందరు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియా, ఆర్డీవో రంగనాథ్‌రావు, మున్సిపల్ కమిషనర్ సుజాత, డీఎస్పీ నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఐలమ్మకు నివాళులు

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజిబుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాటస్పూర్తి ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జుకంటి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిప్పిరి వెంకటి, కౌన్సిలర్లు నజీరోద్దీన్, హాపీజ్‌బేగ్, గెరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ, గైని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన ధీరవనిత ఐలమ్మ

- ప్రభుత్వ సలహాదారుడు ఎమ్మెల్యే పోచారం

బాన్సువాడ టౌన్: తెలంగాణ తెగువను యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన ధీరవనిత ఐలమ్మ అని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా పట్టణంలోని తాడ్కోల్ రోడ్డులో గల ఐలమ్మ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిని వీరనారి ఐలమ్మ అని గుర్తు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్, మాజీ ఎమ్మెల్యే కత్తెర గంగాధర్, మున్సిపల్ చైర్మెన్ జంగం గంగాధర్, డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, ఏజాస్, ఖాలేక్, పిట్ల శ్రీధర్, ప్రజాప్రతినిదులు, తదితరులున్నారు.


బాన్సువాడలో చాకలి ఐలమ్మ జయంతిలో పాల్గొన్న ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు పోచారం శ్రీనివాస్‌రెడ్డి

భగీరథ నీరు కలుషితం

- ఎల్లారెడ్డిలో ప్రధాన పైప్‌లైన్ లీకేజీ
- విష జ్వరాలతో అల్లాడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 26: గ్రామాలకు సరఫరా చేసే మిషన్ భగీరథ నీరు ప్రధాన పైప్‌లైన్ పగిలిపోయి పలు చోట్ల నీరు కలుషితమవుతోంది. దీంతో కలుషిత నీరు తాగి పట్టణ కేంద్రంతో పాటు మండలవ్యాప్తంగా గ్రామాల్లో విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. వైద్య సిబ్బంది క్యాంపులు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నా విష జ్వరాల నుంచి ప్రజలు పూర్తిస్థాయిలో కోలుకోలేకపోతున్నారు. విష జ్వరాలకు ప్రజల అవస్థకు కలుషితమైన నీరు తాగడమే కారణం అవుతున్నట్లు తెలుస్తోంది. మండల వ్యాప్తంగా ఎస్సారెస్పీ నుంచి మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతోంది. ఈ క్ర మంలో మండలంలోని ఎల్లారెడ్డి, బాన్సువాడ ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన మిషన్ భగీరథ ప్రధా న పైపు పగిలి నీరు కలుషితమవుతోంది. నెలల తరబడి తాగునీరు కలుషితమవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు అని పట్టణ, గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కలుషిత నీటితో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకేజీని అరికట్టాలని కలుషితం లేకుండా స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.


ఎల్లారెడ్డిలో మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ లీకేజీ అవుతున్న దృశ్యం

స్వచ్ఛమైన నీరు అందించాలి

- సాయిలు, ఎల్లారెడ్డి

చాలా చోట్ల మిషన్ భగీరథ పైప్‌లైన్‌లు పగిలి ఉన్నాయి. చాలా రోజులు అవుతున్న ఇప్పటి వరకు మరమ్మతులు చేయకపోవడంతో నీరు కలుషితం అవుతున్నాయి. అదే నీరు తాగి ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. అంతేకాకుండా చాలాసార్లు రంగు మారిన నీళ్ళు వచ్చాయి. అసలే సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్వచ్ఛమైన నీరు అందించాలి.

కౌలాస్ కోటను అభివృద్ధి చేసేందుకు చర్యలు : పీడీ


అధికారులతో మాట్లాడుతున్న పీడీ సురేందర్

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 26: జుక్కల్ మండలం కౌలాస్ గ్రామ శివారులో గల కౌలాస్ కోటను అభివృద్ధి చేసేందుకు రానున్న రోజుల్లో ప్రణాళికలు చేస్తున్నట్లు ఎన్ఆర్ఈజీఎస్ పీడీ సురేందర్ తెలిపారు. గురువారం కౌలాస్ కోట సందర్శనకు వచ్చిన పీడీ కౌలాస్ గ్రామ శివారు నుంచి కోటను పరిశీలించారు. కోటపైకి వెళ్లేందుకు మధ్యలో వాగు ప్రవాహం అధికంగా ఉండటంతో వాగు దగ్గర నుంచే కౌలాస్ కోటను పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ సురేందర్ మాట్లాడుతూ లింగంపేట్ మండలంలో గల పురాతన బావిని అభివృద్ధి చేసి వెలుగులోకి తీసుకవచ్చినట్లుగానే కౌలాస్‌కోటను కూడా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ఉన్నారని, త్వరలోనే కోటను కలెక్టర్ సందర్శిస్తారని తెలిపారు. వాగు ప్రవాహం తగ్గగానే కోటలో బుష్ కటింగ్ లాంటి పనులు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ మండల ఏపీవో తులసీరాం, ఈసీ స్వామిదాస్, టీఏ రవీందర్, పీల్డ్ అసిస్టెంట్లు మారుతి, రాజు, కొండయ్య, రవి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

సస్యరక్షణ శాస్త్రవేత్త విజయ్‌కుమార్

మద్నూర్, సెప్టెంబరు 26: ఉమ్మడి మద్నూర్ మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో రైతులు పండిస్తున్న పత్తి, వరి పంటలను రుద్రూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సస్యరక్షణ శాస్త్రవేత్త విజయ్‌కుమార్ రైతులతో మాట్లాడుతూ పంటలపై వివిధ రకాల తెగుళ్లు ఆశించడం వల్ల సస్యరక్షణ చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. వరి పొలాల్లో బ్యాక్టీరియా, ఎండాకు తెగులు, కంకినల్లి, అలాగే గింజ మచ్చ తెగులు, ఆశించిందని గమనించామన్నారు. బ్యాక్టీరియా ఎండాకు తెగులు నివారణకు కంకులు నిండే దశలో ఉంది. కాబట్టి కాపర్ సంబంధిత మందులు పిచికారీ చేయకుండా ప్లాంటమైసిన్ అనే మందు మాత్రమే 0.4గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. తద్వారా ఉధృతి కొంత వరకు తగ్గుముఖం పడుతుందని తెలియజేశారు. అలాగే కంకినల్లి, గింజమచ్చ తెగులు నివారణకు స్పైరోమెసిఫిన్ 1మి.లీ. ప్లస్ ప్రొపికొనజోల్ 1 మి.లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని తెలియజేశారు. తరువాత ప్రతీ పంటలో క్షేత్రస్థాయి సందర్శనలు నిర్వహించి పత్తి ప్రస్తుతం కాయ ఎదుగుదల దశలో ఉందని ఈ దశలో గులాబీ రంగు పురుగు ఆశించడానికి అవకాశం ఉందని, గులాబి రంగు పురుగు నివారణకు ఎకరానికి 10 చొప్పున లింగాకర్షణ బుట్టలు ముందస్తుగా అమర్చుకున్నట్లయితే దిగుబడి నష్టం జరుగకుండా ఉంటుందని రైతులు సూచించారు. క్షేత్రస్థాయి పంటల పరిశీలనలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజ్‌కుమార్, సస్య రక్షణ విభాగం డాక్టర్ పి.విజయ్‌కుమార్, డోంగ్లి, మద్నూర్ మండలాల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు సమరిన్, సౌమ్య, బసవరాజ్, సంపత్, విశాల్, రైతులు గజానంద్ దేశాయ్, సుభాష్, గంగాధర్, రాజ్‌కుమార్, భీమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.


మద్నూర్‌లో పత్తి పంట పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

భిక్కనూరు: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరిపంటకు చీడపురుగు ఎక్కువగా ఆశించిందని, పత్తి పంటలో రసంపీల్చే పురుగును గుర్తించడం జరిగిందని రుద్రూర్ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణచైతన్య అన్నారు. గురువారం భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లిలో వ్యవసాయాధికారులతో కలిసి శాస్త్రవేత్తలు పంటల పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిపంటకు బాక్టీరియా ఎండుతెగులు ఉన్న రైతులు ప్లాంటమైసిన్ పిచికారీ చేయాలని, నత్రజనిని ఈ సమయంలో వాడకూడదన్నారు. అనంతరం డీఏవో తిర్మల ప్రసాద్ మాట్లాడుతూ పంటల సాగులో ఏమైనా సమస్యలుంటే రైతులు తమ సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ అపర్ణ, మండల వ్యవసాయాధికారిణీ రాధా, రుద్రూర్ శాస్త్రవేత్తలు నరేందర్, దివ్య, మేఘలత, విండో చైర్మన్ నాగర్తి భూంరెడ్డి, ఏఈవోలు ప్రియాంక, లత, రైతులు పాల్గొన్నారు.

రాజంపేట: మండలంలోని శివాయిపల్లి గ్రామంలో గురువారం జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్ వరి, పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూద్రూర్ వర్ని చెరుకు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు నరేందర్ బృందం ద్వారా వరి, పత్తి, కూరగాయల పంటలను పరిశీలించినట్లు తెలిపారు. రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పత్తి, వరి కూరగాయల పంటలో తెగుళ్ళ, చీడపీడల నివారణకు మందులు సూచించారు. పత్తిలో రసం పీల్చే పురుగులు వరిలో అగ్గితెగులు నివారణ సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏడీఏ అపర్ణ, ఏవో సునితరాణి, రైతులు సుధాకర్‌రెడ్డి, భూషణం, రవీందర్‌రెడ్డి,లక్ష్మారెడ్డి, గంగారెడ్డి, ఏఈవో బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి: మండలంలోని బ్రహ్మణపల్లి, సంగోజీవాడి గ్రామాల్లో గురువారం రుద్రూర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు పత్తి, వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంటలపై ఉన్న చీడపీడల నివారణపై రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రమేష్, ఏడీఏ లక్ష్మీప్రసన్న, ఏవో నర్సింలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డి: మండలంలోని ఘన్‌పూర్‌లో వరి పంటలను ఏడీఏ తిరుమల ప్రసాద్, రుద్రూర్ శాస్త్రవేత్తలు పరిశీలించారు. పొలాల్లో ఆకునల్లి, బ్యాక్టీరియల్ లీఫ్‌బ్లైట్‌ను గుర్తించి అందుకు తగిన నివారణ మందులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్, శాస్త్రవేత్తలు దివ్య, మేఘన, నరేందర్, కృష్ణ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

నష్టానికి కారకులైన వారిపై చర్యలు చేపట్టాలి

● పొతంగల్ విండో

మహాజన సభలో సభ్యుల డిమాండ్



పొతంగల్‌లో మాట్లాడుతున్న జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ రావు

కోటగిరి,సెప్టెంబరు 26: రాష్ట్రంలో సహకార సంఘాలకు ఆదర్శంగా నిలిచిన పొతంగల్ విశాల సహకార సంఘం పాలకవర్గం అలసత్వం, అధికారుల నిర్లక్ష్యంతో నష్టాల ఊబిలోకి వెళ్లిందని ఇందుకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు చేపట్టాలని సంఘ సభ్యులు డిమాండ్ చేశారు. పొతంగల్ విశాల సహకార పరపతి సంఘం 89వ సాధారన మహాజన సభ గురువారం సంఘం అధ్యక్షులు శాంతేశ్వర్ పటేల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీవో శ్రీనివాస్‌రావు ప్రత్యేకంగా హాజరయ్యారు. సంఘం పనితీరుపై సంఘ సభ్యులు గతంలో పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో నష్టాలపై విచారణ చేపట్టారు. ప్రాథమిక విచారణలో పలు అంశాల్లో 58లక్షల నష్టం జరిగినట్లు విచారణ జరిపిన అధికారులు నివేదిక అందజేశారు. ఈ సందర్భంగా డీసీవో శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ సంఘంలో వ్యాపారాలు, లావాదేవీలు, పరిపాలన, నిర్లక్ష్యంపై పూర్తిస్థాయిలో విచారణ జరుపఆల్సి ఉందన్నారు. ఇనకం ట్యాక్స్, ప్రావిడెంట్ ఫండ్, సేల్స్ ట్యాక్స్ జరిమానాల వల్ల సంఘానికి నష్టం జరిగిందన్నారు. పీఎఫ్‌లో 7లక్షల రూపాయలు కమర్షియల్ ట్యాక్స్‌లో 21లక్షలు, ఇతర త్రా ఖర్చులలో 30లక్షల రూపాయలు లెక్క తేలకుండా పోయిందన్నారు. ఫర్టిలైజర్ వ్యవహారంతో సుమారు 2కోట్ల రూపాయల లెక్కలు తేలడం లేదన్నారు. ఈ విషయమై స్పందించిన సభ్యులు పాలకవర్గాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నష్టాలకు కారకులైన వారిపై చర్యలు చేపట్టాలని వారి వద్ద నుంచి నగదు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. సహకార సంఘంలో ఇంటర్నల్ ఆడిట్ జరుపాలని కోరారు. విండో కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరించి సరైన సమయంలో మహాజన సభలు నిర్వహించ లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు సమగ్ర విచారణ జరిపి సంఘాన్ని రక్షించాలని సభ్యులు కోరారు.

గోపాల్‌పేటలో భక్తి శ్రద్ధలతో దర్గా ఉత్సవాలు

నాగిరెడ్డిపేట, సెప్టెంబరు 26: మండల కేంద్రంలోని గోపాల్‌పేట్ గ్రామంలో పీరానే పీర్ గౌస్ అజం దస్తగీర్ హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ దర్గా ఉత్సవాలు గురువారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఖాన్ ఖాయే అబిదుల్ హష్మీ పీఠాధిపతి హజ్రత్ ముహమ్మద్ షరీఫోద్దీన్ షత్తారీ ఉల్ ఖాద్రి ఆధ్వర్యంలో దర్గా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ దర్గా ఉత్సవాలలో సంగారెడ్డి జిల్లా అన్నాసాగర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ సూఫీషా మహ్మద్ ఖలీల్ హుస్సేన్ షత్తారి ఉల్ ఖాద్రి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై దర్గా ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం ఖురాన్ పఠనంతో ఉర్సు ఉత్సవాలు ప్రారంభించారు. అనంతరం దర్గా వద్ద గంధం, చాదర్‌లను దర్గాపై సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఖవ్వాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, మాల్తుమ్మెద దర్గా పీఠాధిపతి మహ్మద్ రహీం, శతారి ఉల్ ఖాద్రి, మహ్మద్ అబ్దుల్ ఖరీం పాల్గొన్నారు.

సాటాపూర్ ఎరువుల దుకాణానికి నోటీస్

రెంజల్, సెప్టెంబరు 26: మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సాటాపూర్‌లో ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణాన్ని గురువారం వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులు ఈ మిషన్ లేకుండా ఎరువులను అమ్ముతున్నందున అమ్మకం నిలుపుదల ఉత్తర్వులను అందించడం జరిగిందని వ్యవసాయ అధికారి తెలిపారు. అనంతరం బోర్గాం గ్రామంలోని అన్నదాత పెస్టిసైడ్ షాప్‌లో తనిఖీలు నిర్వహించి రికార్డులు సరిగ్గా లేనందున అమ్మకం నిలుపుదల ఉత్తర్వులను అందించడం జరిగిందని ఏవో లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు.

మహిళా భద్రతే షీ టీం లక్ష్యం : ఏఎస్సై

ముప్కాల్, సెప్టెంబరు 26: మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మహిళ భద్రతే షీ టీం లక్ష్యంగా ఉంటుందని ఏఎస్సై శంకర్ అన్నారు. గురువారం బాల్కొండ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో నాటికలు, పాటల ద్వారా విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించకూడదని, అలా చేస్తే వారికి కఠినమైన శిక్షలు ఉంటాయని, మహిళలకు అండగా షీటీం పని చేస్తుందని, అత్యవసర సమయంలో 87126 59795, 100డయల్ చేయాలని సూచించారు. ఇష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని, మత్తుపదార్థాలకు బానిసలు కోవోద్దని, అంతేగాకుండా సెల్‌ఫోన్‌కు ఎంత దూరం ఉంటే అంత భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

రెంజల్,సెప్టెంబరు 26: మండలంలోని సాటాపూర్ గ్రామంలో గురువారం మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు 8 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులతో పాటు ఒక ఎల్‌వోసీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు అండగా ఉండేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా న్యాయం చేకూరుతుందని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనారోగ్యం పాలైన వ్యక్తులకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరు కృషి చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కృత.జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిరెడ్డి, జావీదోద్దీన్, గంగాకిషన్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో మహాజన సభ

బోధన్‌రూరల్,సెప్టెంబరు 26: బోధన్ పట్టణంలో గురువారం మహాజన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీకి సంబంధించిన లెక్కలను సొసైటీ సెక్రెటరీ ఉమాకాంత్ రైతులకు వివరించారు. బోధన్ సొసైటీ లాభాల్లో ఉందని రైతులకు వివరించారు. వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని సభలో తీర్మానించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని కోరారు. రైతు రుణమాఫీపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన ఏడీఏ

రెంజల్, సెప్టెంబరు 26: మండలంలో అకాల వర్షానికి నష్టపోయిన పంటలతో పాటు వరిపంటకు బ్యాక్టీరియా, ఎండు తెగులు, సుడిదోమ కలిగిన పంటలను వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డితో కలిసి ఏడీఏ అలీం అహ్మద్ పరిశీలించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు బ్యాక్టీరియా, ఎండు తెగులు, సుడిదోమ వంటి తెగుళ్ల ద్వారా పంట నష్టం వాటిల్లిందని వీటి నివారణకు తగిన సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారుల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి అజయ్, రెంజల్ పీఏసీఎస్ కార్యదర్శి ఇంద్రసేన్, రైతులు చంద్రశేఖర్, సాయిలు, నారాయణ, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలి

కోటగిరి,సెప్టెంబరు 26: ఖరీఫ్ కోతలు ప్రారంభం కావడంతో తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. కోటగిరి మండలంలోని కొత్తపల్లి సహకార సంఘం మహజన సభ శుక్రవారం విండో అధ్యక్షులు సునీల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి సంఘానికి ఎక్లాస్‌పూర్‌లో గోడౌన్, కొత్తపల్లిలో రైస్‌మిల్ ప్రహరీ నిర్మించాల్సి ఉందని వివరించారు. సంఘం ఆధ్వర్యంలో పెస్టిసైడ్ షాపులు ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. రుణమాఫీ, రైతు భరోసాపై ప్రభుత్వం స్పందించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు లక్ష్మారెడ్డి, తుకారాం, కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన సిరికొండ బంజార నాయకులు

డిచ్‌పల్లి, సెప్టెంబరు 26: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను హైదరాబాదులో గురువారం సిరికొండ బంజార సంఘం నాయకులు కలిసి సన్మానించారు. అధిష్టానం నూతనంగా టీపీసీసీ బాధ్యతలు మహేశ్ గౌడ్‌కు అప్పజేప్పడంతో సిరికొండ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు విస్తృత ప్రచారం చేయాలని మహేశ్ గౌడ్ సూచించారని నాయకులు తెలిపారు.

బోధన్‌లో ప్రశాంతంగా రేషన్ డీలర్ల రాత పరీక్ష

బోధన్‌రూరల్, సెప్టెంబరు 26: బోధన్ డివిజన్ పరిధిలో గురువారం నిర్వహించిన రేషన్ డీలర్ల రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 180 మంది అభ్యర్థులను అర్హులుగా ఎంపిక చేసిన అధికారులు బోధన్ డిగ్రీ కళాశాలలో గురువారం రాత పరీక్ష నిర్వహించగా 179మంది హాజరయ్యారని బోధన్ తహసీల్దార్ విఠల్ తెలిపారు. ఎడపల్లి, కోటగిరి, బోధన్, సాలూర మండలాల్లో ఖాళీగా ఉన్న 18రేషన్ డీలర్ల షాపులలో డీలర్ల భర్తీకి రాత పరీక్ష నిర్వహించారు. అభ్యర్థుల మార్కుల జాబితాను సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద గోడపై ప్రదర్శించారు. మార్కుల జాబితా ప్రదర్శించడంతో రాత పరీక్ష రాసిన అభ్యర్థులతో సబ్ కలెక్టర్ కార్యాలయం కిక్కిరిసింది. ఈసందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో మాట్లాడుతూ మెరిట్ సాధించిన వారికి త్వరలోనే ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

ప్రమాదవవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి

నందిపేట, సెప్టెంబరు26: మండల కేంద్రంలోని రాజనగర్ దుబ్బా ప్రాంతానికి చెందిన పత్రి కన్నయ్య(34) అనే వ్యక్తి ఊరచెరువులో ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందినట్లు ఎస్సై ఎ.హరిబాబు తెలిపారు. ఇటీవల గణేష్ నిమజ్జనంలో భాగంగా గణేష్ ప్రతిమలను నిమజ్జనం చేసిన ఊరచెరువులో వాటి ఇనుప చువ్వలను తీసుకునేందుకు చెరువులోకి దిగిన కన్నయ్య ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడని పోలీసులు తెలిపారు. ఈనెల 25న ఇంటి నుంచి వెళ్ళిన కన్నయ్య బైపాస్ రోడ్డులోని ఊరచెరువులో శవమై కనిపించాడని పోలీసులు పేర్కొన్నారు. మృతుని భార్య పత్రి హుసేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎ.హరిబాబు తెలిపారు.

నడిపల్లిలో ఘనంగా ఊర పండుగ

డిచ్‌పల్లి, సెప్టెంబరు 26: మండలంలోని నడిపల్లి గ్రామంలో ఊర పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా తయారు చేసిన గ్రామ దేవతలను ఊరేగింపు నిర్వహించి ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలు అమ్మవారికి సమర్పించారు.

రామగుండం థర్మల్ ప్లాంటును నెలకొల్పాలి

● జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన

మెండోర, సెప్టెంబర్ 26: రాష్ట్రంలో రామగుండం థర్మల్ ప్లాంటు మొత్తం నిర్మాణాన్ని రాష్ట్ర జెన్‌కో ఆధ్వర్యంలోనే నెలకొల్పాలని ఎట్టి పరిస్థితుల్లో సింగరేణి భాగస్వామ్యాన్ని అంగీకరించేది లేదని రాష్ట్ర పవర్ ఇంజనీర్స్ యూనియన్ జేఏసీ నాయకులు రఫీక్, సతీష్, భరత్ స్పష్టం చేశారు. గురువారం మండలంలో పోచంపాడ్ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో విద్యుత్ ఉద్యోగులు నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ నాయకులు రఫిక్, సతీష్, భరత్‌లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ అయిన రాష్ట్ర జెన్‌కో ద్వారానే రామగుండం థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సురేష్‌కుమార్, వేణుగోపాల్, నితిన్‌సింగ్, ప్రవీన్, తక్కన్న, మంజుల, మేఘన, స్వాతి, హేమలత, నవనీత, సింధుజ, నితిష్, నవనీత్, గంగాధర్, వినోద్‌కుమార్, శేఖర్, విద్యుత్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్య ఆరోగ్య పరీక్షలు

మోర్తాడ్, సెప్టెంబరు 26: మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు సఫాయి మిత్ర సురక్ష శిబిరంలో భాగంగా గురువారం పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మోర్తాడ్, గాండ్లపేట్, దొన్కల్, పాలెం, ధోన్‌పాల్, శెట్‌పల్లి గ్రామ పంచాయతీ వర్కర్‌లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 64 మంది బీపీ, షుగర్, అవసరమైన రక్త పరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుమల, వైద్యులు ప్రవీన్‌కుమార్, పూజ, రాజేందర్, ఫార్మసిస్ట్ సంజీవ్, గంగాధర్, పద్మ పాల్గొన్నారు.

చేపూర్‌లో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల శ్రమదానం

ఆర్మూర్‌రూరల్, సెప్టెంబరు 26: ఆర్మూర్ మండలం చేపూర్‌లో గురువారం పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు శ్రమదానం చేపట్టారు. చేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించి శుభ్రం చేశారు. పాఠశాల విద్యార్థులకు పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించడం వల్ల కలిగే ప్రయోజనాలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిష్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి మహేష్, కమిటీ సభ్యులు శృతిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలి

నవీపేట,సెప్టెంబరు 26: అర్హులైన రైతులకు 2 లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీని అమలు చేయాలని నవీపేట సొసైటీ మహాజన సభలో తీర్మానించారు. గురువారం సొసైటీ ఆవరణలో 62వ మహాజన సభను నిర్వహించారు. నవీపేట సొసైటీలో 800 మంది సభ్యులకు గాను కేవలం 300 మందికి మాత్రమే రుణమాఫీ వర్తించిందని మిగిలిన 500 మందికి రుణమాఫీ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. అంతకుముందు పలువురు సభ్యులు మాట్లాడుతూ గతంలో సొసైటీలో ఉద్దరగా ఎరువులు పొంది బకాయిలు చెల్లించని వారి నుంచి వెంటనే సంబంధిత డబ్బులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అబ్బన్న, వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్‌లు రాము, బాల గంగాధర్, గణేష్, శ్రీనివాస్, గోపి, కాంతం, కార్యదర్శి మహేష్ తదితరులున్నారు.

ఎడపల్లిలో సహకార సంఘం మహాజన సభ

ఎడపల్లి, సెప్టెంబర్ 26: మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎడపల్లి సహకార సంఘం అధ్యక్షుడు పోల మల్కారెడ్డి ఆధ్వర్యంలో మహాజన సభను నిర్వహించారు. ఈ సభ ప్రారంభంలో సహకార సంఘం లావాదేవీలను సంఘ సభ్యులకు సంఘం కార్యదర్శి రాజారాం సభలో చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ మల్కారెడ్డి మాట్లాడుతూ తాను అధికారం చేపట్టే నాటికి నష్టాల్లో ఉన్న సహకార సంఘం ప్రస్తుతం లాభాల్లో ఉందని అందుకు సహకరించిన ప్రతి సభ్యునికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సహకార సంఘం అభివృద్ధికి కావలసిన కొన్ని తీర్మానాలను సంఘ సభ్యులు ఆమోదించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్‌ను సహకార సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు.

జానకంపేటలో..

జానకంపేట సహకార సంఘం సర్వసభ్య పమావేశం చైర్మన్ మిద్దె నరేందర్ అధ్యఓతన నిర్వమించారు. ఈ కార్యక్రమానికి డీసీసీబీ బ్యాంకు చైర్మన్ కుంట రమేష్ రెడ్డి, డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, శరత్‌లు హాజరయ్యారు. వీరిని సంఘ షభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం సంఘం ఛైర్మన్ నరేందర్ సహకార సంఘానికి బీరువాను అందించారు. ఈ కార్యక్రమంలో ఇరు సహకార సంఘాల డైరెక్టర్‌లు బర్దిపూర్ ప్రవీణ్, అనీల్ రెడ్డి , సుమన్, నాయకులు, రైతులు తదితరులు ఉన్నారు.

మండల విద్యాధికారిగా సాయిలుకు అదనపు బాధ్యతలు

ఎడపల్లి, సెప్టెంబర్ 26: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తె/మీ ప్రధానోపాధ్యాయులు సాయిలు మండల విద్యాశాఖ అధికారిగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి, క్రమశిక్షణను పెంపొందించడానికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

పొతంగల్ ఎంఈవోగా శంకర్

కోటగిరి,సెప్టెంబరు 26: పొతంగల్ మండల విద్యాశాఖ అధికారిగా కల్లూర్ జడ్పీహెచ్‌ఎస్ హెచ్ఎం శంకర్ బాధ్యతలు స్వీకరించారు. పొతంగల్ మండ ల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. కార్యాలయంలో ఎంఈవో నాగనాథ్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్లిన ఎంఈవో నాగనాథ్‌ను పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నాగనాథ్, అమ్జద్ ఖాన్, ప్రభాకర్, తారోజాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

చోరీకి యత్నించిన ఇద్దరు మహిళల అరెస్టు

బోధన్‌రూరల్, సెప్టెంబరు 26: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గంగవ్వ అనే మహిళ బాన్సువాడ బస్సు ఎక్కుతుండగా దెగ్లూర్‌కు చెందిన ఇద్దరు మహిళలు ఆమె మెడలోని బంగారు పుస్తెల తాడును లాగేందుకు ప్రయత్నం చేయగా ఆమె అరవడంతో ప్రయాణికులు దొంగతనానికి యత్నించిన మహిళలను పోలీస్‌లకు అప్పజెప్పారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ వెంకట నారాయణ మాట్లాడుతూ బాన్సువాడ మండలం బండపల్లి గ్రామానికి చెందిన గంగవ్వ బోధన్ నుండి సొంతూరు వెళ్లడానికి అంబేద్కర్ చౌరస్తా బస్టాండ్ వద్ద బస్సు ఎక్కుతుండగా చోరీ యత్నం ఘటన చోటు చేసుకుందన్నారు. స్థానిక మహిళల పట్టుకుని దొంగతనానికి యత్నించిన మహిళలను పోలీసులకు అప్పగించారన్నారు. ఈ సందర్భంగా గంగవ్వ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేశామన్నారు.

సెప్టెంబరు 30న చలో ఇందిరాపార్కు

డిచ్‌పల్లి, సెప్టెంబరు 26: గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నా కార్మికులు విజయవంతం చేయాలని జిల్లా పంచాయతీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి గంగాధర్ పిలుపునిచ్చారు. గురువారం పంచాయతీ కార్మికులతో కలిసి డిచ్‌పల్లిలో చలో ఇందిరా పార్కు పోస్టర్ లను ఆయన ఆవిష్కరించారు. చాలీ చాలనీ వేతనాలతో ఉద్యగ భద్రత లేకుండా విధులు నిర్వహిస్తున్న తమను రెగ్యూలర్ చేస్తు జీతలు పెంచాలని, ఈఎస్ఐ, పీఎస్ సౌకర్యాం కల్పించాలని డిమాండ్ చేశారు. 30న జరిగే ధర్నా కార్యక్రమానికి కార్మికులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ అనంతరం ఎంపీడీవో రవీందర్,ఎంపీవో శ్రీనివాస్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు.

మూర్ఛ వ్యాధితో వ్యక్తి మృతి

మాక్లూర్, సెప్టెంబరు 26: మాక్లూర్ మండలం కల్లెడి గ్రామానికి చెందిన రంగం మహేష్ (28) అనే వ్యక్తి మూర్ఛ వ్యాధితో మృతి చెందినట్టు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మృతుడు బుధవారం సాయంత్రం చికెన్‌షాప్‌కు బయలుదేరి వెళ్లి ఎంతకు ఇంటికి తిరిగి రాలేదు. గురువారం ఉదయం పంట చెనులో శవమై కనిపించాడు. మృతునికి మూర్ఛ వ్యాధి ఉందని, మూర్ఛ వ్యాధితో మృతి చెంది ఉంటాడని కుటుంబసభ్యులు వెల్లడించారు. మృతుని భార్య శరణ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తి

● బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



వేల్పూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



చాకలి ఐలమ్మ జయంతిలో పాల్గొన్న రజక సంఘం సభ్యులు



ఆర్మూర్‌లో నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

వేల్పూర్, సెప్టెంబరు 26: నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తి అని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. గురువారం వేల్పూర్ శివగౌరి రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు రేగుల్ల రాములు, బబ్బురు ప్రతాప్‌రెడ్డి, వేల్పూర్ శివగౌరి రజక సంఘం సభ్యులు దేవేందర్, లక్ష్మణ్, జైపాల్, శ్రీనివాస్, చంటి, నరేష్, కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని పులే విగ్రహం వద్ద గురువారం చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మండల దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు మల్లూరి రాజారాం ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన తెలంగాణ వీర వనిత, తెలంగాణ సా యుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. నిజాం నిరంకుశ పాలనపై నిప్పులు కురిపించిన వీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జంబవా మామిడి మల్లయ్య పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో..

కమ్మర్‌పల్లి: తెలంగాణ వీరనారి వనిత చాకలి ఐలమ్మ జయంతిని మండలంలోని బషీరాబాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో ఆమె చిత్రపటానికి గ్రామ రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నవీపేట: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం మండలంలోని నాళేశ్వర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బినోల సొసైటీ చైర్మన్ హన్మాండ్లు, మాజీ సర్పంచ్ సరిన్, నర్సింగ రావు, ప్రవీణ్, శ్రీనివాస్, రాజు, రజక సంఘం అధ్యక్షులు దేవన్న, భోజేందర్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

రుద్రూరు: మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మండల రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం జరుపుకున్నారు. ముందుగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు జనగరి జయరాం, రజక సంఘం సభ్యులు వీరపురం సాయిలు, నరేందర్, గంగాధర్, శంకర్, భీమయ్య పాల్గొన్నారు.

ఎడపల్లి: మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మండల రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం ప్రధాన కార్యదర్శి మల్లెపూల శ్రీనివాస్ రజక సంఘం సభ్యులు మల్లెపూల సాయిలు, నాగయ్య, సాయిలు, బాబయ్య, నారాయణ, గంగా శేఖర్, రాజు, హన్మాండ్లు, శంకర్, నరేందర్, భాస్కర్ ఉన్నారు.

డొంకేశ్వర్: చాకలి ఐలమ్మ జయంతిని డొంకేశ్వర్ మండల కేంద్రంలో రజక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డొంకేశ్వర్ కార్య దర్శి శేఖర్ గౌడ్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని బీజేపీ ఆధ్వర్యంలో గురువారం 129వ చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దోబిఘాట్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, పట్టణ ప్రధానకార్యదర్శి పులి యుగంధర్, ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షుడు బాశెట్టి రాజ్‌కుమార్, ఉదయ్‌గౌడ్, దక్షిణమూర్తి, బట్టు రాము, కోల మధు, చుక్కల అనిల్ పాల్గొన్నారు.

రెంజల్: తెలంగాణ వీర వనిత, పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని రజక సంఘం నాయకులు అన్నారు. గురువారం మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో మండెల్ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాయిరెడ్డి, మొగులనా, నర్సయ్య, ఖుద్దుస్, గాండ్ల ప్రసాద్, సుధాకర్ రావు, సాయిలు, సురేష్ పటేల్, రజక సంఘం నాయకులు శ్రీనివాస్, సాయిలు, సుమన్, మోహన్, ఎల్లయ్య, ప్రశాంత్, ప్రభాకర్ పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తికి ప్రతిరూపం అని బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్య దాము అన్నారు. గురువారం సాలూర మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, సొసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, నాయకులు నరేందర్ రెడ్డి, అల్లె రమేష్, డిస్కో సాయిలు, పాండు, వెంకట్ పటేల్, రవి, తదితరులు పాల్గొన్నారు.

● **బోధన్ పట్టణంలో**

బోధన్ పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

● బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి



క్రీడల ప్రారంభ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 26: క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం, ఆరోగ్యకమైన జీవితానికి దోహదపడతాయని, ప్రతీ యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకుని సమయాన్ని క్రీడల కోసం కేటాయించి మంచి క్రీడాకారుడిగా నిలవాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కమ్మర్‌పల్లి మండకేంద్రంలోని మినీ స్టేడియం క్రీడా ప్రాగణంలో నిర్వహిస్తున్న 68వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడోత్సవాల ప్రారంభంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని ఒడిన వారు గెలుపు కోసం కష్టపడాలన్నారు. క్రీడల నిర్వహణ అంత సులువు కాదని మల్లేష్ లాంటి క్రీడా ప్రేమికులు ఉండడం వల్లే క్రీడలు జీవంగా ఉంటున్నాయన్నారు. క్రీడల నిర్వహణకు కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. మా వియ్యంకుడు వ్యాపారవేత్త దయానందరెడ్డి దాతృత్వానికి అవధులు లేవని నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు పాఠశాలల్లో డిస్క్ బెంచీలు, క్రీడా దుస్తులు కంప్యూటర్లు, వ్యాయామ పరికరాలు అందించిన ఘనత ఆయనదేనన్నారు. రానున్న రోజుల్లో అమీర్‌నగర్ లాంటి గ్రామీణ పాఠశాల విద్యార్థులకు సైతం స్పోర్ట్స్ డ్రెస్‌లు, క్రీడాపరికరాలు అందించే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. తన ప్రభుత్వ హయంలోనే కమ్మర్‌పల్లి మినీ స్టేడియం ఏర్పడిందని ఇదే మైదానంలో తొలి సారిగా మండల స్థాయి క్రీడలు నిర్వహించడం తనకానందంగా ఉందన్నారు. లక్షలాది వ్యయంతో నిర్మించిన స్టేడియాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రా మస్తులు, యువతదేనన్నారు. క్రీడల నిర్వహణ, భోధన తదితర వసతులు కల్పించిన దాతలను అయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫేడరేషన్‌కార్యదర్శి ఎం. నాగమణి, మండల క్రీడల కన్వీనర్ సాయన్న, ఎంపీడీవో రాజా శ్రీనివాస్, తహసీల్దార్ ఎం.అంజనేయులు, ఎంఈవో ఎన్ ఆంధ్రయ్య, సింగిల్‌విండో చైర్మన్‌లు రేగుంట దేవేందర్, కుంట ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గడ్డం స్వామి, బాలెరావు రాజేశ్వర్, దేవయ్య, పీఈటీలు పవన్, కె.గంగాధర్, వి.గంగాధర్, నాగభూషణం క్రీడాభిమానులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

దసరాకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ

● అర్ధాంతరంగా ఆగిన బస్టాండ్ నిర్మాణానికి 2.5 కోట్లు విడుదల
● ఎమ్మెల్యే మదన్ మోహన్



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 26 : ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని మూడు మండలా ల్లోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఎల్లారెడ్డిలో 50, నాగిరెడ్డిపేట 16, లింగంపేట్ 22, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసినట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపా రు. అనంతరం ఎమ్మెల్యే మదన్‌మోహన్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని అన్నారు. రైతు రుణమాఫీతో రాష్ట్రంలోని రైతులకు ఎంతో మేలు కలిగిందని అన్నారు. త్వరలో రైతులకు రైతు భరోసా కూడా వచ్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ప్రజలందరూ వ్యవ సాయం మీద ఆధారపడి బతుకుతున్న బతుకులు అని అన్నారు. అర్ధాంతరంగా ఆగిన ఎల్లారెడ్డి బస్టాండ్‌కు నిధులు లేక ఆగిపోయిన పనులను త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. గరీబోళ్లకు ఇండ్లు లేవని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులు ఆగడంతో నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి దశకు చేరుకుందన్నారు. దసరా పండుగ రోజు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ప్రారంభిస్తామని తెలిపారు. ఎల్లారెడ్డి బస్టాండ్ నిర్మాణం పనులకు 2.5 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి పనులు ప్రారంభం వేగవంతంగా కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వెంకట్ రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ సామేల్, గయా జుద్దీన్ పాల్గొన్నారు.

ఘనంగా ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలు



కమ్మర్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

ముప్కాల్, సెప్టెంబరు 26: ముప్కాల్ మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మగ్గిడి ముత్యంరెడ్డి కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సాగర్, డీసీసీడెలిగేట్ ఉపాధ్యక్షుడు సుంకరి రాజ్‌కుమార్, చిన్న గంగారెడ్డి, కోల ప్రవీణ్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద జైడిరవి, కోల సుభాష్, ప్రశాంత్, ముస్కు శీను, మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలను కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు సుంకెట రవి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తిప్పిరెడ్డి శ్రీనివాస్ పడిగెల ప్రవీణ్, జిల్లా మైనారిటీ నాయకుడు అబ్దుల్ రఫీ, పాలెపు నర్సయ్య, బుచ్చి మల్లయ్య, కొముమలమురళి, శ్రీనివాస్, శేఖర్, నల్ల గణేష్, అజాహరోద్దీన్, ప్రదీప్, ప్రసాద్, అజ్మత్ హుసేన్, గణేష్ గౌడ్, శ్రీరాముల మురళి, మోహన్, అశన్న పాల్గొన్నారు.

మోర్తాడ్: మోర్తాడ్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రోగులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ జన్మదినం పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గిర్మాజీగోపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. తొలుత ఆసుపత్రిలో రోగులకు, సిబ్బంది పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని పదిమంది కాంగ్రెస్ నాయకు లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో గిర్మాజీ గోపి, మాజీ ఎంపీపీ జె.గంగాధర్, నందంగౌడ్, నరేష్, గురువయ్య, మహిపాల్, రవి పాల్గొన్నారు.

బాధితుడికి రూ.2లక్షల 50వేల అందజేత

ముప్కాల్, సెప్టెంబరు 26: బాల్కొండ మండలం కిసాన్‌నగర్ గ్రామానికి చెందిన పి.నర్సయ్య తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి చేరగా, ఆపరేషన్ చేయించు కోవాలని వైద్యులు సూచించారు. ఈ విషయమై ఆపరేషన్ కోసం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్‌ను సంప్రదించగా సీఎం సహాయనిధి నుంచి రూ.2లక్షల 50వేల ఎల్‌వోసీని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎల్‌వోసీ అందజేసిన సునీల్ కుమార్‌కు బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 26: పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో గురువారం విద్యార్థులకు సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎంఎ సలీం మాట్లాడుతూ విద్యార్థులకు విద్య హక్కు చట్టం బాల కార్మికుల హ క్కు చట్టం ఇతర చట్టాల గురించి అవగాహన కల్పించారు.

ఆర్మూర్‌లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబరు 26: పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో గురువారం స్వచ్ఛతా హీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు పాల్గొన్నారు.

అంకాపూర్ గ్రామాన్ని సందర్శించిన రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులు

ఆర్మూర్‌రూరల్, సెప్టెంబరు 26: మండలంలోని అంకాపూర్ గ్రామాన్ని గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం కోనరావుపేట మండలాల్లోని నాగులపల్లి గ్రామానికి చెందిన ఆదర్శ పరస్పర సహకార సంఘ రైతులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో కొనారావుపేట రైతులు దేవరావు, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రైజ్‌మనీ అందజేత

ఆర్మూర్ రూరల్, సెప్టెంబరు 26: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గురువారం ప్రైజ్ మనీ అందజేశారు. బాల్కొండ మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి జ్ఞాపకార్థం పదో తరగతిలో మొదటి రెండు స్థానాల్లో గెలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున నగదు బహుమతిని మహేందర్‌రెడ్డి అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పర్వీన్, పెర్కిట్ వీడీసీ అధ్యక్షుడు దేవేందర్, సత్యం, నాగరాజు, గంగాధర్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో మగ్గిడి విద్యార్థులకు ప్రథమ బహుమతి

ఆర్మూర్‌రూరల్, సెప్టెంబరు 26: ఇటీవల నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన డి.శ్రీనివాస్ మెమోరియల్ టోర్నమెంట్‌లో మగ్గిడి ఉన్నత పాఠశాల విద్యార్థులు వాలీబాల్ విభాగంలో ప్రథమ స్థానం సాధించినట్టు వ్యాయమ ఉపాధ్యాయుడు మధు తెలిపారు. వాలీబాల్ విభాగంలో మగ్గిడి పాఠశాల బాలుర, బాలికల జట్టు ప్రథమ స్థానం పొంది ఒక్కొక్క జట్టుకు రూ.10వేల నగదు పురస్కారాన్ని అందుకున్నారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతులు సాధించిన బాలబాలికల జట్లను గురువారం పాఠశాలలో హెచ్ఎం హరిత, వీడీసీ సభ్యులు అభినందించారు.

మండల క్రీడల్లో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

ఆర్మూర్‌రూరల్, సెప్టెంబరు 26: ఆర్మూర్ పట్టణ శివారులోని గాంధీనగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థులు ఇటీవల జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో జరిగిన మండలస్థాయి క్రీడా పోటీల్లో ఐదు విభాగాల్లో బహుమతులు సాధించినట్టు కరస్పాండెంట్ మానస గణేష్ తెలిపారు. ఖోఖో సబ్ జూనియర్ బాలుర విభాగంలో ప్రథమ, కబడ్డి సబ్ జూనియర్ బాలుర విభాగంలో ప్రథమ, మార్చ్‌పస్ట్‌లో ప్రథమ, ఖోఖో సబ్ జూనియర్‌లో కబడ్డీ సబ్ జూనియర్‌లు బాలికల జట్టు ద్వితీయ బహుమతులు సాధించినట్టు వారు తెలిపారు. క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను కరస్పాండెంట్ మానస గణేష్, పరిపాలన అధికారిణి పద్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

నవీపేట,సెప్టెంబరు 26: గర్భిణులు, బాలింతలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలలో చదువుకుంటున్న పిల్లలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని ఐసీడీఎస్ సీడీపీవో స్వర్ణలత కోరారు. గురువారం మండలంలోని నాగేపూర్ రైతు వేదికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన పోషణ మాసం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని కోరారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మార్చడం జరిగిందని దీని ద్వారా చిన్నారులకు నూతన విద్యను అందించాలని సూచించారు. అంతకుముందు చిన్నారులు నిర్వహించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పలువురు గర్భిణులకు సామూహిక సీమంతం, పలువురు చిన్నారులు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగనాథ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు రాధాలక్ష్మి, భాగ్యలక్ష్మి, నాగేపూర్ మాజీ సర్పంచ్ స్వరూప, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులున్నారు.

పోలియో నిర్మూలనకు రోటరీ క్లబ్ కృషి

పెర్కిట్, సెప్టెంబరు 26: ఆర్మూర్ పట్టణంలోని రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్‌ను రోటరీ గవర్నర్ శరత్ చౌదరి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో పోలి యో నిర్మూలనకు రోటరీ ఎంతగానో కృషి చేసి ఎక్కడ కూడా పోలియో కేసులు లేకుండా చేసిన ఘనత రోటరీదేనని, ప్రజల సహాయార్థం రోటరీ ద్వారా కిడ్నీ ఫెయిల్ అయిన వారి కోసం డయాలసిస్ సెంటర్‌ను, చిన్న పిల్లలకు ఉచిత గుండె ఆపరేషన్‌లు, క్యాన్సర్ వ్యాధి చివరి దశ చేరి ఇక నయం అనుకున్న తరుణంలో హైదరాబాద్ స్పార్శ ఆసుపత్రి ద్వారా 10వేల500రోగులకు ఉచిత సేవలు అందించడం విశేషమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రజనీష్‌కిరాడ్ మాట్లాడుతూ చిన్న చిన్న సేవ కార్యక్రమాలతో పాటు రాబోయే రోజుల్లో మెగా ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామన్నారు.



మాట్లాడుతున్న రోటరీ గవర్నర్ శరత్ చౌదరి

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

• ఎంపీడీవో భారతి

బీర్కూర్, సెప్టెంబరు 26 : ఇందిరా మహిళా శక్తి పథకంలో గ్రామీణ మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధించాలని ఎంపీడీవో భారతి అన్నారు. గురువారం బీర్కూర్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీడీవో హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేలా వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు అందిస్తోందని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా రుణాలు అందిస్తుందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గేదెలు, నాటు కోళ్ల పెంపకం చేపట్టి అదనపు ఆదాయం సమకూర్చు కోవాలన్నారు. గ్రామాల్లో మహిళలు చిన్నచిన్న వ్యాపారాలు చేయాలన్నారు. నాణ్యమైన ఆహార పదార్థాలను తయారు చేసి చక్కగా ప్యాకింగ్ చేసి మార్కెటింగ్ చేసుకోవాలని సూచించారు. చిన్నచిన్న వ్యాపారం చేయడం వల్ల పెద్దపెద్ద లాభాలు వస్తాయని అన్నారు. బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు సమయం ప్రకారం సకాలంలో వంద శాతం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం గంగాధర్, అన్ని గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

దుర్కి సహకార సంఘంలో మహాజన సభ

నసురుల్లాబాద్, సెప్టెంబరు 26: దుర్కి ప్రాథమిక సహకార సంఘం మహాజన సభ గురువారం దివిటి శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం కార్యదర్శి గంగారాం సంఘం జమ ఖర్చులను చదివి వినిపించారు. రుణమాఫీకి ఏ షరతులు లేకుండా ఏక కాలంలో రుణమాఫీ చేయాలని తీర్మానం చేశామన్నారు. రెండు లక్షలపైన ఉన్న రుణాలను ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల వరకు మాఫీ చేయాలని తీర్మానం చేశారు. వర్షాకాలం వరి కొనుగోలులో దొడ్డు రకం వడ్లకు బోనస్ ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వంను కోరుతూ రెండు లక్షల లోపల ఉన్న రుణాలను మాఫీ కాని వారికి త్వరితగతిన మాఫీ చేయాలని కోరుతూ ప్రభుత్వం ఇచ్చి పట్టా భూములకు అప్పులు ఇవ్వాలని సభ్యులు కోరారు. ఇట్టి భూములకు అప్పు ఇవ్వాలని బ్యాంకు వారిని కోరుతూ తీర్మానించి సంఘం బాకీ పడిన దీర్ఘకాలిక రుణాలను సభ్యుల నుంచి వసూలు చేయవలసిందిగా తీర్మానించడం, ఇప్పటి వరకు రుణమాఫీ అయిన సభ్యులందరూ సంఘంకు వచ్చి రుణం తీసుకోవాలని తీర్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ ఛైర్మన్ మెగావత్ అరుణ్ నాయక్, డైరెక్టర్లు పురం శ్రీనివాస్, మిదెల రాములు, దీవిటి రాజు, మాలోత్ ముకుంద్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ నర్సింలు, ఏఈవో సాయి, సుమన్, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు సంఘం పరిధిలోని రైతులందరూ, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

నసురుల్లాబాద్, సెప్టెంబరు 1: మండలంలోని నెమలి గ్రామంలో గురువారం ఏఎస్ఐ వెంకట్‌రావు గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఎవరైనా గాని మీ ఫోన్‌కు ఫోన్ చేసి బ్యాంకు వివరాలు, మీ ఏటీఎం కార్డుతో డబ్బులు డ్రా చేసి టైంలో ఎవరైనా గాని వచ్చి పక్కనే నిలిచి ఉంటే వారికి మీ ఏటీఎం కాని మీ పిన్ నెంబర్ గాని చెప్పకూడదని, అలాగే మీరు బైక్‌పై వెళ్లేటప్పుడు వెహికిల్ ధ్రువపత్రాలు లైసెన్స్ తప్పనిసరిగా వెంట ఉండాలని, ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు ఉన్నారు.

పెద్దమల్లారెడ్డిలో వైద్య శిబిరం

భిక్కనూరు, సెప్టెంబరు 26: మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో గల ఆరోగ్య ఉప కేంద్రంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ మేరకు వైద్య సిబ్బంది మాట్లాడుతూ రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తులు వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో వెంకటరమణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు

భిక్కనూరు, సెప్టెంబరు 26: మండలంలోని బాగిర్తిపల్లి, ఇసన్నపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ, భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్యుడు రవీందర్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ ప్రతీ బుధవారం భిక్కనూరు పీహెచ్‌సీలో కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు మెడికల్ ఆఫీసర్‌లకు

మెమో ఇచ్చే అధికారం లేదు : శ్రీనివాస్

కామారెడ్డిటౌన్, సెప్టెంబరు 26: తహసీల్దార్ స్థాయి క్యాడర్ అధికారులకు మెడికల్ ఆఫీసర్‌లకు మెమో ఇచ్చే అధికారంలేదని టీజీడీఏ (తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జుక్కల్ సీహెచ్‌సీలో బయో మెడికల్ వెస్ట్‌కు సంబంధించి మెడికల్ ఆఫీసర్‌కు వివరణ ఇవ్వాలని స్థానిక తహసీల్దార్ మెమో జారీ చేశాడని ఆ అధికారం ఆయనకు లేదని అన్నారు. మండల వైద్యాధికారి క్యాడర్ ఆర్డీవోతో సమానమైందని మండల తహసీల్దార్ ఏ విధంగా మెమో జారీ చేస్తాడని తమ అసోసియేషన్ తరఫున ప్రశ్నిస్తున్నామని అన్నారు. ఆసుపత్రిలో ఏదైన తప్పిదం ఉంటే డీసీహెచ్ఎస్, డీఎంహెచ్‌వో, కలెక్టర్ మెమో జారీ చేయాల్సి ఉంటుందే తప్ప ఈ విధంగా మెడికల్ ఆఫీసర్ కంటే చిన్నక్యాడర్ అధికారులకు మెమో జారీచేసే అధికారం లేదని తెలిపారు.

వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తికి ప్రతీక

బీర్కూర్, సెప్టెంబరు 26 : మండలంలోని బరంగేడ్గి గ్రామంలో గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రజక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ ధిక్కార స్వరానికి నిలువుటద్దం, మహిళా లోకానికి స్ఫూర్తిప్రదాత, వీర వనిత చాకలి ఐలమ్మ అని తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు అనిల్‌కుమార్, సురేష్, గంగారాం, నాగేష్, హన్మాండ్లు, సాయిలు, పీరుగొండ, పోచుగొండ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్: మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల రజక సంఘం అధ్యక్షుడు ఇందూరి దేవిదాస్ ఆమె గొప్పతనాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు రాములు, సాయిలు, మోహన్, ఆయా పార్టీల నాయకులు కృష్ణ పటేల్, బండి హన్మాండ్లు, శివాజీ, కాలనీ వాసులు ప్రకాష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్: మండలంలోని మిర్జాపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతిని రజక సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘ సభ్యులు ఆమె పోరాటాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు మహేందర్, అంజయ్య, నాయకులు పురం వెంకటి తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు: మండల కేంద్రంతో పాటుగా మండలంలోని అన్ని గ్రామాల్లో రజక సంఘం ఆధ్వర్యంలో, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రజక సంఘం ప్రతిని ధులు, ఆయా పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో ఆయా గ్రామాల రజక సంఘం ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట: తెలంగాణలో తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర మాత ఐలమ్మ అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ అన్నారు. ఆయన గురువారం లింగంపేట మండలంలోని కొర్పోల్ గ్రామంలో ఐలమ్మ జయంతి సందర్భంగా రజకులు ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఆమెకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటంలో విజయం సాధించి మహిళల శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన వీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్య క్షుడు నారాగౌడ్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాజు, ఎల్లమయ్య, రామ్‌రెడ్డి, రఫీఖ్‌లతో పాటు రజక సంఘం అధ్యక్షులు మండలంలోని వివిధ గ్రామాల రజకులు ఉన్నారు.

గాంధారి: మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు ఐలమ్మ చేసిన పనులను వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, ఏఎంసీ ఛైర్మన్ పరమేష్, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచ్ సంజీవ్, తూర్పు రాజు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్: మండల కేంద్రంతో పాటు అమర్లబండ, తిర్మన్‌పల్లి, ధర్మారావుపేట గ్రామాల్లో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల రజక సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

పెద్ద కొడప్‌గల్: జుక్కల్ ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులు ఐలమ్మ చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీవో రాము మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, హరీష్, సిబ్బంది రాజు, అనిల్, గంగారాం, వాణి తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ: దోమకొండ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.తెలంగాణ సాయుధ పోరాటంలో పెత్తందారులకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం మరువలేనిదని అన్నారు. పండించిన వారికే పంట దక్కాలనే నినాదం ప్రజల్లోకి తీసుకెళ్లిన వీరవనిత అని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ స్వామిదాస్, ఎంఈవో విజయ్‌కుమార్, ఏపీఓ రజని, సీనియర్ అసిస్టెంట్ మాణిక్‌రావు, మాజీ జడ్పీటీసీ తిరుమల్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు నర్సింలు, వడ్లూరి శ్రీను, ఎల్లయ్య, నర్సింలు,భూమయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డి: మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలో రజక సంఘం నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఆమె పోరాటస్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజకసంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బాలరాజు, నాయకులు నారాయణ, దేవయ్య, రాజయ్య, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలనుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీకాంత్, సీనియర్ అధ్యాపకులు సంతోష్, వీరేశం, శ్రీనివాస్, సతీష్‌చంద్ర, మల్లేషం, సరస్వతి తదితరులు పాల్గొన్నారు

కామారెడ్డి టౌన్: మండలంలోని ఇస్రోజివాడి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజకసంఘ సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ 129వ జయంతిని భాగంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎల్లారెడ్డి రజక సంఘ సభ్యులు ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు పర్వయ్య, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, శేఖర్, సంగమేశ్వర్, స్వరూప, నాగమణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.


బరంగేడ్గిలో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం


ఇస్రోజీవాడిలో ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి


కోర్పోల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్


మిర్జాపూర్‌లో చాకలి ఐలమ్మ జయంతిలో రజక సంఘం సభ్యులు

ఎక్కపల్లి తండాలో లేగదూడపై చిరుత దాడి

లింగంపేట, సెప్టెంబరు 26: మండలంలోని ఎక్కపల్లితండాలో లేగదూడపై చిరుత దాడి చేసి గాయపరచడంతో మిగతా ఆవులు చిరుతపై దాడికి ప్రయత్నించడంతో చిరుత పారిపోయినట్లు పశువుల కాపరి తెలిపారు. తండాలోని మోహన్‌కు చెందిన ఆవులను సమీపంలోని అటవీ ప్రాంతంలో మేతకు తీసుకువెళ్లగా అక్కడ చిరుత లేగదూడపై దాడి చేసి మెడను కొరకగా అక్కడ వున్న ఆవులు ఒక్కసారిగా చిరుతపై దాడికి ప్రయత్నించడంతో చిరుత లేగదూడను వదిలివెళ్లినట్లు మోహన్ తెలిపాడు. లేగదూడకు మెడకు గాయమయ్యిందని చికిత్సలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అటవీ శాఖ అధికారులు స్పందించి చిరుతను పట్టి ఇతర చోట్ల వదిలి పెట్టాలని తండా వాసులు కోరుతున్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు

నసురుల్లాబాద్, సెప్టెంబరు 26: టీపీఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నల్గొండ జిల్లా మిత్రులకు మద్దతుగా వారికి సంఘీభావం తెలుపుతూ మండల పంచాయితీ కార్యదర్శులు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. నల్గొండ జిల్లాలో పంచాయితీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటూ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని తిరిగి వారికి వీధుల్లోకి తీసుకోవాలని టీపీఎస్ఎఫ్ (తెలంగాణ పంచాయితీ సెక్రటరీస్ ఫెడరేషన్) తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

గాంధారి, సెప్టెంబరు 26:క్రీడలతోనే ప్రతి ఒక్కరికి మానసికోల్లాసం ఉంటుందని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. గురువారం 68 వ రాష్ట్ర అంతర్‌పాఠశాల క్రీడలను మండలంలోని పేట్ సంగెంలో ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతోనే విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వం లభిస్తుందని తెలిపారు. ఎల్లారెడ్డినియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పరచడమే తన ధ్యేయమని తెలిపారు. మండల కేంద్రంలో క్రీడమైదానం మంజూరుచేయించానని పేర్కొన్నారు. అనంతరం ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొని ఆమె పోరాటస్ఫూర్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్‌నాయకులు,ఉపాధ్యాయులు, గ్రామస్తులుపాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలో నివేదికను త్వరగా అందించాలి

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 26: కామారెడ్డి జిల్లాలోని 13 మండలాల్లో అమ్మఆదర్శ పాఠశాలలో జరిగిన పనులకు విజిలెన్స్‌క్వాలిటీ నివేదికను త్వరగా అందించాలని టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ అధికారులకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఉత్నూర్ ప్రాథమిక, రామేశ్వర్ పల్లి ప్రాథమిక, కోటాల్ గడ్డ,లింగాయిపల్లి, క్యాసంపల్లి, దేవాయిపల్లి, మోతె,భిక్కనూర్ జడ్పీహెచ్ఎస్, ఎల్లంపేట్ జడ్పీహెచ్ఎస్,మోతె జడ్పీహెచ్ఎస్, క్యాసంపల్లి జడ్పీహెచ్ఎస్, అక్కపూర్ జడ్పీహెచ్ఎస్, లచ్చపేట జడ్పీహెచ్ఎస్,భిక్కనూర్ ప్రాథమిక పాఠశాలలో పనులు పూర్తయని తెలిపారు. సంబంధిత పాఠశాలలను విజిలెన్స్‌నాణ్యత విభాగం తక్షణమే తనిఖీ చేసి డీపీఆర్‌ఈ నివేదిక సమర్పించి పెండింగ్ నిధులను విడుదలచేసేందుకు ప్రధానోపాధ్యాయులకు సహకరించాలని కోరారు.

మాజీ ఎంపీపీ అంత్యక్రియల్లో రాజకీయ ప్రముఖులు

బిచ్కుంద, సెప్టెంబరు 26:బిచ్కుంద మాజీ ఎంపీపీ అశోక్‌పటేల్ అంత్యక్రియలలోరాజకీయ ప్రముఖులు, అధికారులు,అనధికారులు,వ్యాపారస్తులు పాల్గొని నివాళ్లుఅర్పించారు. 25 సంవత్సరాల రాజకీయాలలో రాజుల్ల గ్రామ ఉపసర్పంచ్‌గా, 2013లో గ్రామసర్పంచ్‌గా, ఎంపీపీగా ప్రజలకు మెరుగైన సేవలు అందించి చిరస్థాయిగా ముద్రవేసుకున్నారు. మాజీ ఎంపీపీ అశోక్ పటేల్ పార్థివదేహానికి ఎమ్మెల్యే తోటలక్ష్మీకాంతారావు, మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే,మాజీ ఎంపీ బీబీపాటిల్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే కంటతడి పెట్టడం అందరిని కలిచివేసింది.

నిర్ణీత గడువులోగా సీఎంఆర్ సరఫరా చేయాలి

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 26: నిర్ణీత గడువులోగా సీఎంఆర్ సరాఫరా చేయని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురవారం కలెక్టరేట్‌లో పౌరసరాఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఈనెల 30లోగా సరఫరా చేయని పక్షంలో అపరాధ రుసుం విధించడంతో పాటు వచ్చే వానాకాలంలో ధాన్యం కేటాయింపులు జరగవని తెలిపారు. ఖరీఫ్ సీజన్ 2021-22,2022-23 డిఫాల్ట్ అయిన మిల్లులపై క్రిమినల్ చర్యలు,ఆర్ఆర్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పౌరసరాఫరాలసంస్థ అధికారి రాజేందర్, సహాయ పౌరసరాఫరాల శాఖ అధికారి నరసింహరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

బిచ్కుంద, సెప్టెంబరు 26: మండలంలోని హస్గుల్ గ్రామంలో బీహార్ రాష్ట్రానికి చెందిన మనీష్‌కుమార్ (17) అనే యువకుడు అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్‌ఐమోహన్‌రెడ్డి తెలిపారు. మనిష్‌కుమార్ కూలి పనుల నిమిత్తం హస్గుల్ గ్రామానికి చెందిన ప్రవీణ్ వద్ద చేరాడని తెలిపారు.అదేగ్రామంలో బీహార్ రాష్ట్రానికిచెందిన నందకిషోర్,హంటులు ఈనెల 19 న మనీష్‌కుమార్‌ను పిలుచుకుని పోయారు.ఆరోజు నుంచి మనీష్ కనిపించకుండా పోవడంతో మృతుని అన్న సుభాష్‌యాదవ్ ఫిర్యాదుమేరకు పంచనామా నిర్వహించి అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మహిళా సంఘాలను సమర్థవంతంగా నిర్వహించాలి

సదాశివనగర్, సెప్టెంబరు 26:గ్రామాల్లోని మహిళ సంఘాలను సమర్థవంతంగా నిర్వహిస్తు మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా సీఏలు,సీసీలు కృషిచేయాలని డీపీఎం సురేష్‌కుమార్ తెలిపారు. గురువారం సదాశివనగర్‌లో నిర్వహించిన మహిళా సమాఖ్య సమావేశానికి హజరై మాట్లాడారు. సంఘాలలో తీసుకున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ది సాధించాలని తెలిపారు. గ్రామాలలో కొనసాగుతున్న చిన్నసంఘాల పుస్తక నిర్వహణ సక్రమంగా చేపట్టి పొదుపులు రుణచెల్లింపులు నెలవారి సమావేశాలు క్రమంతప్పకుండా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజారెడ్డి, సీసీలు గౌరైరాములు, ఆంజనేయులు, లింగం,నరేందర్‌రెడ్డి,కృష్ణంజలి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాల విద్యార్థినుల క్షేత్రప్రదర్శన

సదాశివనగర్, సెప్టెంబరు 26:తెలంగాణ వ్యవసాయకళాశాల రాజేంద్రనగర్ విద్యార్థినిలు గురువారం సదాశివనగర్ మండలంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతుల పంటల క్షేత్ర సందర్శన నిర్వహిస్తు పంటల సమయసారిని, రైతుల పంటలలో ఎదుర్కోంటున్న సమస్యలు వాటి నివారణ గురించి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రజాపతి, సింగిల్‌విండో ఛైర్మన్ కమలాకర్‌రావు, ఏఈవోలు శ్రీనివాస్‌నాయక్, కవిత,కళాశాల విద్యార్థినిలు అభినయ తదితరులు పాల్గొన్నారు.

నేడు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రమాణ స్వీకారం

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 26 : నేడు ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యంపు రాఘవులు ఫంక్షన్ హాల్‌లో ఉందని మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా మారెడ్డి రజితారెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కార్యదర్శి శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

భర్త హత్య కేసులో భార్యకు జీవిత ఖైదు

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 26: పెద్దకొడప్‌గల్ మండలానికి చెందిన తడకంటి సాయిలును హత్యకేసులో ఆయన భార్య అంజవ్వకు జీవిత ఖైదును జిల్లా న్యాయమూర్తి వీఆర్ ప్రసాద్ విధించినట్లు ఎస్పీ సింధూ శర్మ తెలిపారు. 2022 జూన్ 10న డబ్బుల విషయంలో భార్య అంజవ్వతో సాయిలు తరుచూ గొడవపడడంతో కొద్దిరోజులు మద్నూర్‌లో కిరాయికి ఉంది. పెద్దమనుషులు నచ్చ చెప్పడంతో తిరిగి భార్యభర్తలు కలిసి ఉన్నారు. ఆ తర్వాత మళ్లీ డబ్బుల విషయంలో గొడవపడడంతో ఎలాగైన అడ్డు తొలగించుకోవాలని బాగా తాగి ఉన్న సాయిలు మెడకు దోతితో బిగించి హత్యచేసినట్లు తెలిపారు. మృతుడు తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకుని కోర్టులో హాజరుపరచగా విచారణ సాగించిన న్యాయస్థానం గురువారం జీవితఖైదుతో పాటు రూ.2వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో ఇద్దరి మృతి

తాడ్వాయి, సెప్టెంబరు 26: తాడ్వాయి మండలంలోని కృష్ణాజీవాడి గ్రామానికి చెందిన సాకలి సాయవ్వ (37) ఆర్థిక ఇబ్బందులతో మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సాయవ్వ భర్త పెద్ద సాయిలు బతుకుదెరువు కోసం దుబాయ్‌కి వెళ్లాడు.ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక బుధవారం గడ్డిమందు తాగి ఆత్మహత్యయత్నం చేయగా కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డిపేటకు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు.అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన ఫాతిమా (45) అనే మహిళ కుటుంబకలహాలు, ఆర్థిక ఇబ్బందులతో ఇంట్లో పురుగుల మందు తాగింది. కుటుంబీకులు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్సనిమిత్తం నిజామాబాద్‌కు తరలించగా గురువారం మృతి చెందింది. మృతురాలి భర్త అహ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ సంజీవ్ తెలిపారు.

శనగ విత్తనాల కేంద్రం ప్రారంభం

గాంధారి, సెప్టెంబరు 26: మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో శనగ విత్తనాల కేంద్రంను గురువారం ప్రారంభించారు. 25 కిలోల శనగ విత్తనాల బ్యాగు రూ.2250 ఉంటుందని ప్రతి రైతు విత్తనాలు వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ సాయికుమార్, సింగిల్‌విండో కార్యదర్శి సాయిలు,వైస్ ఛైర్మన్ ఉద్దల్‌సింగ్, మోహన్‌రెడ్డి, తాడ్వాయి సంతోష్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలపై అన్నదాతల ఆగ్రహం

• విండో సీఈవోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

బీర్కూర్, సెప్టెంబరు 26: బీర్కూర్ సహకార సంఘం అధ్యక్షుడు కొల్లి గాంధీ అధ్యక్షతన గురువారం మహాజన సభ నిర్వహించారు. విండో సీఈవో విఠల్ సంఘానికి సంబంధించిన లావాదేవీలను సభలో చదివి వినిపించారు. లావాదేవీలకు సంబంధించిన రైతులు అడిగిన ప్రశ్నలకు సీఈవో సరైన సమాధానాలు చెప్పకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. విండో సీఈవోను సస్పెండ్ చేయడంతో పాటు ఛైర్మన్ రాజీనామా చేయాలంటూ సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో మహాజన సభ రసాభాసగా మారింది. సభ ప్రారంభం నుంచి ముగిసే వరకు ఛైర్మన్, సీఈవోలను అడుగడుగునా నిలదీశారు. సహకార సంఘంలో భారీగా అవకతవకలు జరిగాయని రైతులు ఆరోపించారు. లెక్కలు అడిగితే సమాధానాలు ఇవ్వడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండనక వాననక ఆరుగాలం కష్టపడి పంటలను సాగు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే రోజుల తరబడి ధాన్యం కొనుగోలు చేయకుండా ఇబ్బందులుకు గురి చేసేవాడని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దళారుల దగ్గర డబ్బులు తీసుకుని వారి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేవారని ఆరోపించారు. తరుగు పేరిట రైతుల డబ్బులు దోచేశారని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే సీఈవోను సస్పెండ్ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. తమకు అనుకూలమైన రైస్‌మిల్లులకు ధాన్యం పంపుతున్నారని, రైస్‌మిల్లర్లు తరుగుపేరిట రైతులకు రావాల్సిన మొత్తం నుంచి డబ్బులు కట్ చేస్తున్నారని రైతులు ధ్వజమెత్తారు. సీఈవోను ప్రతీ విషయంలో వెనుకేసుకురావడంపై విండో ఛైర్మన్‌పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఛైర్మన్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని, క్వింటాల్ ధాన్యానికి రూ.500ల బోనస్ అందించాలని, సీఈవోను బదిలీ చేయాలని, వివిధ అంశాలపై తీర్మానాలు చేశారు.